



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తా సేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 20 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :131 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




కోల్‌కతా హోటల్‌లో అగ్ని ప్రమాదం..

## 9 మంది బంగ్లా దేశీయుల దుర్మరణం

కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటన లో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు.

వివరాలు 2లో..



ఎన్‌టీఏ సంస్కరణలపై అఫిడవిట్ దాఖలు

## చేయాలని ఆదేశం..

నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థ (టీూ)లో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది



డీఎంకే నేతల అవినీతి వివరాలు నా

## దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు.

వార్త 2లో

‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి

# ముఖ్యమంత్రా?



2 లో..

‘టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా’..

రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు

కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారు

‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’

పరకాల టికెట్‌పై సవాల్

సుష్మితా పటేల్ సంచలన ప్రకటన

కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు. ‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు’ అని సుష్మితా వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

నేను అద్దె కట్టుకోవాలి.. బీజేపీకి

## రాజీనామాపై షెహజాద్ పూనావాలా..



2

బీజేపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ మాజీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన నిర్ణయానికి గల కారణాలను వెల్లడించారు. బీజేపీని వీడటం వెనుక రాజకీయ విభేదాలు లేవని, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితుల కారణంగానే పార్టీ నుంచి తప్పుకున్నానని ఆయన స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం తొలిసారి ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పరిస్థితులను వివరించారు.



2

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు.. ఈడీ విచారణకు నిధి అగర్వాల్

మాజీమంత్రులు

2

## హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్


మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.



తెలంగాణలో బిజెపిని

## అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు?: చామల

2





2

పల్లె పల్లెకు

## ప్రజాపాలన - - పల్లె పల్లెకు పొన్నం

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదు అని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన అని తెలియజేశారు.

# ‘పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా?

## ‘టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా’..

## రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు

## కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారు

## ‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’

## పరకాల టికెట్‌పై సవాల్

## సుష్మితా పటేల్ సంచలన ప్రకటన

వరంగల్ : న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు. ‘పొంగులేటి



ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు’ అని సుష్మితా వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

### ‘హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?’

కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా? అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు.

### పరకాల టికెట్‌పై సవాల్

రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మితా పటేల్ ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

### రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు: సుష్మితా

రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మితా పటేల్ ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు.

# డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్



చెన్నై, న్యూస్‌వార్ ప్రతినిధి

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు.డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ‘ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి’ అని అన్నారు.

# కోల్‌కతా హోటల్‌లో అగ్ని ప్రమాదం.. 9 మంది బంగ్లాదేశీయుల దుర్మరణం

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు.ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

# నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టులో విచారణ..

## ఎన్‌టీఏ సంస్కరణలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థ (చీూా)లో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడిందిఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది (చీూా =వటశీతీఎం). విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్–2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు.. ఈడీ విచారణకు నిధి అగర్వాల్

హైదరాబాద్,

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన కేసులో సినీ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన విచారణలో ఆమె ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించి కుదుర్చుకున్న కాంట్రాక్టులు, వాటి కాలపరిమితి, ప్రచారం కోసం అందించిన కంటెంట్, సోషల్ మీడియా లేదా ఇతర వేదికల ద్వారా నిర్వహించిన ప్రమోషన్స్‌పై కూడా ఈడీ అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం.ఇక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు నిధి అగర్వాల్‌కు అందిన రెమ్యునరేషన్‌పై కూడా ఈడీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఒక్కో ప్రమోషన్‌కు ఎంత మొత్తంలో పారితోషికం తీసుకున్నారు, ఆ మొత్తాలు ఏ విధంగా చెల్లించబడ్డాయి, ఎవరి నుంచి చెల్లింపులు వచ్చాయి వంటి అంశాలపై అధికారులు వివరాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

# నేను అద్దె కట్టుకోవాలి.. బీజేపీకి రాజీనామాపై షెహజాద్ పూనావాలా..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

బీజేపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ మాజీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన నిర్ణయానికి గల కారణాలను వెల్లడించారు. బీజేపీని వీడటం వెనుక రాజకీయ విభేదాలు లేవని, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితుల కారణంగానే పార్టీ నుంచి తప్పుకున్నానని ఆయన స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం తొలిసారి ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పరిస్థితులను వివరించారు. పూర్తికాలం రాజకీయాల్లో కొనసాగడం వల్ల తన వ్యక్తిగత ఖర్చులను నిర్వహించడం కష్టంగా మారిందని పూనావాలా తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అధికార ప్రతినిధులకు లేదా కార్యకర్తలకు జీతాలు చెల్లించవని చెప్పారు. దీంతో ఇంటి అద్దె వంటి సాధారణ ఖర్చులను కూడా భరించడం కష్టంగా మారిందని వివరించారు. ‘నేను నా ఇంటి అద్దె చెల్లించాలి. రోజువారీ ఖర్చులు చూసుకోవాలి’ అని ఆయన తన పరిస్థితిని వివరించారు. పార్టీపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీని వీడాలనే ఆలోచన తనకు అకస్మాత్తుగా రాలేదని పూనావాలా తెలిపారు. పార్టీకి రాజీనామా చేసి ప్రైవేటు రంగంలోకి తిరిగి వెళ్లడం గురించి 2024 నుంచి ఆలోచిస్తున్నానని చెప్పారు . కొన్ని వారాల క్రితం తాను మొదటిసారి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు పార్టీ నాయకత్వానికి తెలియజేశానని, ఆ సమయంలో పార్టీ పెద్దలు తనతో మాట్లాడారని వెల్లడించారు. అయితే ఈసారి మాత్రం తన నిర్ణయం తుది నిర్ణయమని స్పష్టం చేస్తూ బీజేపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులన్నింటికీ రాజీనామా చేసినట్టు తెలిపారు.

# మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

హైదరాబాద్,

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ వార్తతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హౌస్ అరెస్ట్..

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సనత్ నగర్, అమీర్‌పేట డివిజన్‌లకు చెందిన ముఖ్య నాయకులను పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.



# తెలంగాణలో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు?: చామల

భువనగిరి:

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని విమర్శించే స్థాయి కేంద్రమంత్రి బండి సంజయ్‌కు లేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ మండిపడ్డారు. బండి సంజయ్ కు చామల రీకౌంటర్ ఇచ్చారు. బిజెపిపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేకపోవడంతో ఆ పార్టీకి అధికారంలోకి రావడంలేదన్నారు. గత పదేళ్లలో మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేశారని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబుకు ఓట్లు వేస్తే ఎంపిలను బీజేపీకి తాకట్టు పెట్టారని చురకలంటించారు. 18వ లోక్‌సభ చంద్రబాబుపై ఆధారపడి నడుస్తోందని చురకలంటించారు. 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఎవరున్నారని, కెసిఆర్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి మోదీ కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్నారని, అలాగే మీ మిత్రుడు కిషన్ రెడ్డి కూడా అధికారంలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారని, ఆయన తర్వాత బండి ఆ బాధ్యతలు చేపట్టారని, 2023లో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు అని, 2018లో మిమ్మల్ని అధికారంలోకి రాకుండా అడ్డుకున్నది ఎవరు? అని ప్రశ్నించారు. మీపై, మీ పార్టీపై నమ్మకం లేదు కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. కెసిఆర్ పై తెలంగాణ ప్రజలు నమ్మకం కోల్పోయారని, అయితే, పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతుంటే బిజెపి ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. మొన్న ఎన్నికల్లో అవయవదానంతో బిజెపికి ఎనిమిది ఎంపి స్థానాలు కట్టబెట్టింది బిఆర్ఎస్ కాదా? అని చామల నిలదీశారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవడంతో పదేళ్లపాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు దోపిడీ చేస్తుంటే బండి సంజయ్ మౌనంగా చూస్తూ ఊరుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పల్లె పల్లెకు ప్రజాపాలన -- పల్లె పల్లెకు పొన్నం

హైదరాబాద్:


హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదు అని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన అని తెలియజేశారు. తన నియోజకవర్గంలో ‘పల్లె పల్లెకు ప్రజాపాలన -- పల్లె పల్లెకు పొన్నం’ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రతి మండలంలో వరుసగా గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా అందజేయాలని, ప్రతి సమస్యను రికార్డు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమం తదితర అంశాలపై గ్రామాల వారీగా సమీక్ష చేస్తామని, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం, మరికొన్ని దీర్ఘకాలిక పరిష్కారం అవసరం ఉంటుందని, సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రోత్సహిస్తామని, సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేయడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. సబ్సిడీ, రుణ సదుపాయాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి ప్రయోజనం అందేలా చూస్తామని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పొన్నం సూచించారు. ఓటర్లకు సంబంధించి వచ్చిన నోటీసులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అభ్యంతరాలను ప్రజాస్వామ్య పద్ధతిలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా, గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో ముందుకు వెళ్తామని పొన్నం తెలియజేశారు.

**సంపాదకీయం...**

# 'సప్తధార' సాకారమైతేనే ప్రగతి

**ఆగస్టు 15న ఢిల్లీ ఎర్రకోటపై ప్రధాని మోడీ 13వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఈసారి ఎలా ఉంటుందో అని అందరూ ఆసక్తిగా నిరీక్షించారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసిన కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆందోళనల తరువాత, ప్రభుత్వం అనుసరించే సాధారణ వైఖరి ఏమిటో ఈ ప్రసంగంద్వారా అంచనా వేయాలని భావించారు. సిజెపి, జెన్‌జెడ్ నిరసనలు, వాటికి దారితీసిన అంతర్లీన కారణాలు, ఇంకా కొనసాగుతున్న అసంతృప్తి, దేశానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలు గానే మిగిలాయి. 75 నిమిషాల ఆయన ప్రసంగంలో రెండు ప్రధాన అంశాలు స్పష్టంగా కనిపించాయి. మొదటిది వామపక్షాలు, ఉద్యమ కార్యకర్తలు, వామపక్ష సిద్ధాంత మేధావులపట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడానికి సిద్ధంగా లేదనే సంకేతం అందించారు. సాయుధ నక్సలైట్లను ఓడించినా, నక్సలైట్ భావజాలం ఇంకా మిగిలే ఉందన్నారు. ఈ సందర్భంగా 'దిమాగీ నక్సల్స్ ' అనే కొత్త భూతాన్ని తెరపైకి తెచ్చారు. అలాంటి వ్యక్తులను వ్యవస్థ నుంచి ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ శక్తులు అవకాశాల కోసం చూస్తున్నాయని, హింస, అరాచకానికి దారితీసే మార్గాలను అన్వేషిస్తూ సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు వివిధ వ్యూహాలను అవలంబిస్తున్నాయని హెచ్చరించారు. మరోవైపు యువత ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఆశలు కలిగించేలా సప్తధార పేరున ఏడు ప్రధాన లక్షాలను వెల్లడించారు. ఈ ప్రసంగం ప్రత్యేకంగా దేశంలోని యువ పౌరులను ఉద్దేశించి చేసింది. పెద్ద కలలు కనడం, దృఢమైన సంకల్పంతో ముందుకు సాగడం, వేగంగా అమలు చేయడం అవసరమని స్పష్టం చేశారు. దేశాన్ని కృత్రిమ మేధస్సు (ఎఐ) యుగానికి సిద్ధం చేయడానికి వచ్చే ఏడాదిలో ఒక కోటి మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు అందేలా పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు.**

అలాగే ఆవిష్కరణలు, క్వాంటమ్ టెక్నాలజీ, అంతరిక్ష రంగం, రోబోటెక్స్, డేటా సెంటర్లు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రక్షణ పరికరాల ఉత్పత్తిలో భారత్‌ను స్వావలంబన దిశగా తీసుకెళ్లాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఇందులో డ్రోన్లు, తదుపరి తరం రక్షణ వ్యవస్థలు వంటి అత్యంత ఆధునిక సాంకేతికతల అభివృద్ధి కూడా భాగమని పేర్కొన్నారు. ఈ హామీలు భవిష్యత్‌పై స్పష్టమైన లక్షాలుగా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని, ప్రతి భారతీయుడు సహజంగానే అభినందిస్తారు. అయితే ఈ లక్షాలను, సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన జాతీయ విధానాన్ని రూపొందించాలని ప్రధాని మోడీ కోరుకున్నారా లేదా అందుకు ప్రయత్నించారా అన్నది సందేహాస్పదమే. దేశంలో అభివృద్ధి అన్నది నిరంతర ప్రక్రియ. ప్రతి సంవత్సరం సాధించిన పురోగతి, తరువాతి సంవత్సరాల్లో మరింత వేగంగా పెరుగుతూ, సమ్మిళిత ప్రభావాన్ని చూపించగలగాలి. 2014లో ప్రధానమంత్రిగా మోడీ బాధ్యతలు చేపట్టడానికి ముందు, తరువాత సాధించిన విజయాలను కేవలం సంపూర్ణ సంఖ్యల ఆధారంగా సరిపోల్చడం గణాంకపరంగా అంత సముచితం కాదు. రాజకీయంగా కూడా అది వివేక బద్ధతను ప్రశ్నిస్తుంది. బ్రిటిష్ వలస పాలనను ఎదుర్కొని భారత్ ఇప్పుడు స్వతంత్ర దేశంగా 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఇది వరకటి కన్నా మునుపెన్నడూ లేని అసాధారణమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ఒకవైపు భారీ సంఖ్యలో యువజనాభా ఉపాధి రంగంలోకి ప్రవేశిస్తోంది. మరోవైపు సాంకేతిక పరిజ్ఞానం గతంలో ఎన్నడూ లేనంతగా మన జీవన విధానాన్ని, పనితీరును మార్చివేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశానికి అందరూ కలిసికట్టుగా పనిచేసే సమగ్ర విధానం అత్యంత అవసరం. ఎన్నికల్లో గెలవడానికి పోటాపోటీలు, రాజకీయ ప్రయోజనాలు, వీటన్నిటికి అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, వర్గాల మధ్య ఏకాభిప్రాయంతో కూడిన రాజకీయ సంకల్పం అవసరం. దేశం ఎదుర్కొంటున్న ఈ అసాధారణ సవాళ్లను అధిగమించడానికి, అందరూ ఒకే దిశగా, అన్ని చేతులూ కలిసి పనిచేసే విధానం చాలా ముఖ్యం. అభివృద్ధి చెందిన దేశాలను ఇప్పుడు టెక్నో క్యాపిటలిజం కుదిపోస్తోంది. టెక్నో క్యాపిటలిజం అనేది సాంకేతికత, పెట్టుబడి దారీ వ్యవస్థ కలగలసిన ఆధునిక ఆర్థిక సామాజిక



వ్యవస్థ. ఈ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో టెక్నాలజీ, డేటా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రధాన శక్తులుగా మారి నియంత్రిస్తుంటాయి. దీనివల్ల అధిక లాభాలు కొద్ది కంపెనీలు, పెట్టుబడిదారుల వద్ద ఎక్కువగా కేంద్రీకృతం కావచ్చు. ఈ టెక్నో క్యాపిటలిజాన్ని అనుకరించడానికి ప్రయత్నించకుండా మనదేశ పరిస్థితులు, అవసరాలు, విలువలకు అనుగుణంగా స్వంత అభివృద్ధి నమూనాను రూపొందించుకోవాలి. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఇదే అంశాన్ని గుర్తుచేశారు. ఈ సవాళ్లను ప్రధాని మోడీ స్పష్టంగా గుర్తిస్తున్నా, తనను విమర్శించే వారిని శత్రువులుగా పరిగణిస్తున్నట్టు కనిపిస్తోంది. విభజనకు దారి తీసే విభేదాల అగాధాలను మరింతగా పెంచడం కంటే, భిన్నాభిప్రాయాలను వినడం, వాటిని అవగాహన చేసుకోవడం వంటి పద్ధతులను ఆచరణలోకి తీసుకొచ్చినప్పుడే మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయి. ఎర్రకోట సాక్షిగా ప్రధాని మోడీ ప్రకటించిన హామీలు, మెరుగైన విద్య, మంచి ఉద్యోగాలు, అధిక ఆదాయాలు, ఆర్థిక ప్రగతి అవకాశాలుగా మారకపోతే అవి కేవలం రాజకీయ వాగ్దానాలుగానే మిగిలిపోతాయి. వామపక్ష భావ జాలాలకు విశ్వసనీయమైన ప్రత్యామ్నాయంగా అవి నిలవలేవు.

# దిమాగీ నక్సల్స్.. మరో పార్టీ పుట్టుక

## ప్రధాని నోట మాటరావడం ఆలస్యం.. సోషల్ మీడియాలో ఉత్పన్నం

**న్యూఢిల్లీ,**

కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కారాం చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో



హామిీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు. ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీల్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈ పరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడంలేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం మీరే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మేడీ చెప్పాలి. ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్తామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు. ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకుఏ దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.

## మండలిలో రచ్చ చేసేందుకే వచ్చారా

### వైకాపా సభ్యుల తీరుపై మండిపడ్డ కేశవ్

**అమరావతి**

శాసన మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, అల్లరి చేసి సభ నుంచి వెళ్లిపోవాలనేది వైకాపా సభ్యుల ఉద్దేశంగా కనిపిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మండలి సమావేశాల్లో రెండోరోజు కూడా డీఎస్సీ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం నడిచింది. ఛైర్మన్ మోషేను రాజు అధ్యక్షతన కార్యకలాపాలు ప్రారంభం కాగానే... డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని వైకాపా సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మానం తిరస్కరించిన మండలి ఛైర్మన్... ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. దీంతో వైకాపా సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి ఆందోళనకు దిగారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణకు ఛైర్మన్.. మాట్లాడే అవకాశమిచ్చారు. శాసనమండలిలో డీఎస్సీ గురించి చర్చ కోరుతుంటే ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందని బొత్స ప్రశ్నించారు. వేరే ఫార్మాట్లో రావాలని బొత్సకు ఛైర్మన్ చెప్పినా పట్టించుకోలేదు. దీంతో వైకాపా సభ్యుల తీరుపై శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్‌ను అగౌరవపరిచేలా ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలా నడపాలనేది ప్రజలు నిర్ణయించారని... ప్రజాతీర్పు ప్రకారమే సభను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎల్‌నినో సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి.. ఆ అంశంపై ముందు చర్చించి.. డీఎస్సీ గురించి తర్వాత మాట్లాడతామన్నారు. డీఎస్సీ చాలా ముఖ్యమైన విషయమని బొత్స వాదనకు దిగేందుకు ప్రయత్నించగా... పయ్యావుల తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. డీఎస్సీ అంటేనే తెలుగుదేశమని... 14సార్లు డీఎస్సీ ఇచ్చామని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పని చేసి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని బొత్స... ఇప్పుడు డీఎస్సీపై, నిరుద్యోగులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... డీఎస్సీపై శాసనసభలో మాట్లాడి, మండలిలో చర్చించేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. వాస్తవ విషయాలు శాసనసభ మాదిరిగానే మండలిలోనూ చర్చించాలన్నారు. మెగా డీఎస్సీపై చర్చకు సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఏసీలో చర్చించి ఏయే అంశాలు చర్చకు పెట్టాలో నిర్ణయించాలని ఛైర్మన్ మోషేన్‌రాజు సూచించారు. వైకాపా సభ్యుల నినాదాల మధ్య సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు.

## వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

### సామాన్యుడిగా వచ్చి..అసామాన్యుడిగా ఎదిగారు

### కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి

**విశాఖపట్నం,**

కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడానికి కూటమి ఏర్పాటైందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై ప్రధాన మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. తమ కలలను సాకారం చేసే పార్టీని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టులు ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబల్ ఇంజిన్ సర్కార్ పని చేస్తుందని అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్షం కాంగ్రెస్ పార్టీ అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దీనిని తిప్పి కొట్టాలని బీజేపీ శ్రేణులకు సూచించారు.

## స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు ఆమోదం

### గ్రామిణ ప్రాంతాల్లో 34, పట్టణ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్లు

### మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని నిర్ణయం

### ఆర్థికసంఘం నిధులు నష్టపోకుండా సకాలంలో ఎన్నికల నిర్వహణ

### దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ

**అమరావతి**

: స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. అలానే పట్టణ ప్రాంతాల్లో బీసీలకు 33.1 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లను పెంచే అంశంపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేసిన నేపథ్యంలో కేబినెట్ నిర్ణయంకు ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబర్‌లోగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు నష్టపోకుండా ఉండేందుకు ఎన్నికలను సకాలంలో నిర్వహించాల్సిన అవసరాన్ని కేబినెట్ పరిగణనలోకి తీసుకుంది. బిసిలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ప్రత్యక్ష ఎన్నికలు, పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్లు, చైర్మన్ల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్ల విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తూ.. ఒక్కరికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించింది. పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించి కూడా కేబినెట్ పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే 12 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్, వేఫర్ ఎ÷-లాంట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్‌టెక్ ఆధ్వర్యంలో సోలార్ సెల్, మాడ్యూల్ ఎ÷-లాంట్, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలి తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడ ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో హైబ్రిడ్, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. అమరావతి రైల్వే లైన్ కోసం భూసేకరణ, ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన అంశంపైనా నిర్ణయం తీసుకుంది. హ్యామ్ మోడల్‌లో రూ.7,469.46 కోట్లతో రోడ్లు, పార్కుల అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు ఆమోదం తెలిపింది. బీసీ విద్యార్థుల కోసం జేఈఈ, నీట్ పరీక్షల శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉన్నత విద్యా రంగానికి సంబంధించి ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ ఏర్పాటు చేసే బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులకు మార్గం సుగమం కానుంది. ఏపీఎస్‌బీసీఎల్‌కు రూ.5 వేల కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడికి సంబంధించిన ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ బిల్లుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-2 నీటి ప్రాజెక్టులపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఇదిలావుంటే ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు:



187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జైపూర్ మరియు భీమారం మండల ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నాయకులు, సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధికారిక పతాకాన్ని ఆవిష్కరించారు. సమాజంలో జరిగే సంఘటనలను, శుభకార్యాలను మరియు జ్ఞాపకాలను పదిలపరిచే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జైపూర్-భీమారం మండల యూనియన్ అధ్యక్షులు కొరకొప్పుల కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెన్న గణేష్, కోశాధికారి మండల ప్రణీత్ పాల్గొనగా, సంఘం సభ్యులు తిప్పర్తి రమేష్, పెంద్రి శ్రీనివాస్, ధారవేణి తిరుపతి, కోట్రంగి రవీందర్, కోట విష్ణు, చిలకాని సాయి, కోట మహేందర్, సిడెం ప్రకాష్, సెగ్యం రాజుకుమార్ మరియు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష. జైపూర్‌లో మండల స్థాయి సమావేశం.



జైపూర్, ఆగస్టు 19:జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంచిర్యాల రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల అభివృద్ధి అధికారి శ్రీ శ్రీపతి బాపురావు, మండల రెవెన్యూ అధికారి శ్రీమతి వనజారెడ్డి అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై సమగ్రంగా సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో జైపూర్ మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. విద్య, విద్యుత్, వ్యవసాయం, గృహ నిర్మాణం, రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖలకు చెందిన అధికారులు హాజరై ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామాల అభివృద్ధికి శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మెడికల్ కాలేజీ సమీపంలో ఏర్పాటు

కోటిపల్లి మండల సోషల్ మీడియా నాయకులుమాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని 2026 ఆగస్టు 18న మంగళవారం తెల్లవారుజాము విగ్రహాన్ని తొలగించారు ఖబర్దార్ బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఒక తెలంగాణ ఉద్యమకారుడిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఒక అభిమాని ప్రవేట్ స్థలంలో పెట్టుకున్న విగ్రహాన్ని తొలగించారు బిడ్డ ప్రతి ఒక్కటి రాసుకుంటున్నాం మిత్తితో సహా తిరిగి చెల్లిస్తాం చనిపోయిన వారిని దేవుళ్ళుగా భావిస్తారు అలాంటి ఒక గొప్ప మనిషి పైన మీ రాజకీయమా కావున నర్సంపేట నియోజకవర్గ ప్రజలారా రేపు రాబోయే ఎన్నికల్లో వీళ్ళకు రాబోయే రెండు సంవత్సరాల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారం వచ్చాక అదే మెడికల్ కాలేజీ ఎదురుగా 20 అడుగుల పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం




# ప్రమాణాలు చేయడం కాదు అభివృద్ధిలో పోటీపడి చూపించండి



### – అనుమానాల్ని బలపరుస్తూ గుమ్మడికాయ దొంగల్లాగా ప్రవర్తించకండి

### – కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ పై కొత్తపాటి సతీష్ సంచలన వ్యాఖ్యలు

**చండూరు ఆగస్టు 19 (న్యూస్ వార్)**

బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ స్థానిక బ్యాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో పట్టణ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎంతగా ఉపయోగపడుతుందో మనందరికీ తెలుసని అలాంటి పథకంపై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వహించడంతో ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఈ పథకాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వంపైఒత్తిడి తీసుకురావడానికి మన్నటి రోజు బీఆర్ఎస్ పార్టీ తరఫున చండూరు సెంటర్లో ధర్నా చేయడం జరిగిందని దానిలో భాగంగా మునుగోడును అభివృద్ధి పథంలో నిలిపినటువంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడిన మాటలపై కాంగ్రెస్ పార్టీ నిన్న ప్రెస్ మీట్ పెట్టి అనవసర రాద్ధాంతం చేయడం జరిగిందని. గత 70 సంవత్సరాల కాంగ్రెస్ పాలన కాలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మన మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే అని, నియోజకవర్గం మొత్తం గ్రామాలలో ఏ గల్లీలో చూసిన సిసి రోడ్డు ఉందంటే అది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిధులతో వేసినవేనని. బై ఎలక్షన్స్ వచ్చినప్పుడు ఇక్కడికి అత్యధిక నిధులు తీసుకొచ్చి మన మున్సిపాలిటీని అభివృద్ధి తీసింది కూడా కూసుకుంట్లనని, చండూరును మున్సిపాలిటీ చేసింది కాని, రెవిన్యూ డివిజన్ చేసింది కాని, గట్టుప్పలను మండలంగా చేసింది కాని, సీసీ రోడ్లు లేవు అనేటువంటి గ్రామం లేకుండా చేసింది కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని తెలియజేస్తూ, వారు ఈ విషయాలు ధర్నా సమయంలో మాట్లాడుతూ మా కాలంలో మేము ఈ అభివృద్ధి చేసి చూపించాం. మీరేం అభివృద్ధి చేశారని ప్రశ్నిస్తూ గతంలో పంద్ల బండ్లు ఉన్న దగ్గర బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని దాని వెనక టాయిలెట్స్ ఉన్నాయి. కాబట్టి ప్రజలకు ఇబ్బంది కలగదు. అని తీర్మానం చేసింది మీరే. ఇప్పుడు రద్దు చేసింది మీరే. దాని వెనుక కారణం ఏంటో మీకే తెలియాలి. ఈ మార్పు వెనకాల లక్షల రూపాయలు చేతులు మారాయని కాబట్టే గత తీర్మానాన్ని రద్దు చేసి ప్లేస్ మార్చారు అని ప్రజలనుకుంటున్నారన్న విషయం కూసుకుంట ప్రభాకర్ రెడ్డి ధర్నాలో చెబుతూ డబ్బులు ఇచ్చిన వాళ్లకు తెలవాలి, తీసుకున్న వాళ్లకు, తెలవాలి, పైన ఆ భగవంతుడికి తెలియాలి. అంటూ అన్నారే తప్ప మీరు తీసుకున్నారు. మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మేము చెప్పలేదు. పబ్లిక్ లో వచ్చిన వాయిస్ ను మీటింగ్ లో చెప్పడం మాత్రమే జరిగింది. గుమ్మడికాయ దొంగ ఎవరంటే నేనే అని ఎందుకు భుజాలు తడుపుకుంటున్నారో అర్థం కావడం లేదు. అని అన్నారు. ఇక ప్రతి మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే ఉన్నాడు. వాళ్లు మాత్రమే ఈ కలెక్షన్ చేస్తున్నారని చెప్పటం జరిగింది దీనికి ఒక ఉదాహరణగా ఉకొండిలో జరిగిన సంఘటనే చెప్పవచ్చు. ధాన్యసేకరణ సందర్భంలో ప్రతి లోడ్ లో 100 బస్తాలు తీసినటువంటి వ్యక్తి కుంభ శ్రీనివాస్ అన్న విషయం బయటపడలేదా? నేను పేరుతో సహా చెప్తున్నాను మరి వాళ్ళను వచ్చి ఎలాంటి అవినీతి చేయలేదని ప్రమాణం చేయమని చెప్పండి. టైం వచ్చినప్పుడు వాస్తవాలు అన్ని బయటపడతాయి. ఒక ఉదాహరణ చెప్పాం. రేపు శనివారం నాడు మీరు ప్రమాణ కార్యక్రమం పెడతాం అన్నారు కదా ఆ కార్యక్రమంలో ఎలాంటి ఫ్రాడ్ చేయలేదని అదే కుంభం శ్రీనివాస్ రెడ్డిని ప్రమాణం చేయమని అనగలరా? ప్రమాణం చేయమని మేము ఎక్కడ అనలేదు మీరే అన్నారు. మేము ప్రమాణం చేస్తామని. మంత్రి పదవి ఇస్తానంటేనే ఆశపడి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చావు మళ్లీ ఈరోజు నాకు మంత్రి పదవి అక్కర్లేదు నేను తమిళనాడు తరహాలో రాజకీయం చేస్తా అంటున్నావ్ సొంత పార్టీ పెట్టుకొని రాజకీయం చెయ్ నీకు సంబంధించిన వాళ్ళు నీ వెంట వస్తారు అభివృద్ధిలో పోటీ పడండి కూసుకుంట ప్రభాకర్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారో అంతకు రెట్టింపు నిధులు తీసుకురండి నీ సొంత నిధులతో అభివృద్ధి చేస్తారో లేక రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారా?ఏదైతేనేం అభివృద్ధి చేయండి. చండూర్ మున్సిపాలిటీలో ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడకుండా ఏడు నెలల నుంచి అభివృద్ధి పాలన కొనసాగిస్తున్నామని చెప్తున్నారు. చాలా సంతోషం ఇలాంటి పరిపాలనే కావాలని మేము కూడా కోరుకుంటున్నాం కానీ కొంతమంది పర్మిషన్ కి వెళ్తే అనేక రకాల ఇబ్బందులు పెడుతూ విపక్ష చూపుతున్నారు. పోటీ ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు అభివృద్ధి చేయండి అందుకు మేము కూడా సహకరిస్తాం సుశీలమ్మ ఫౌండేషన్ లో ద్వారా కట్టే బస్సు షెల్టర్ ను మేము వ్యతిరేకించడం లేదు. అది నల్లగొండకు వెళ్ళే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుంది. మేం కూడా హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉండే బషల్టర్ నిర్మిద్దామని ఆలోచన చేసినప్పుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ తన సొంత నిధులతో బస్సు షెల్టర్ నిర్మిస్తానని ముందుకు వస్తే, ఆ బస్సు షెల్టర్ నిర్మాణానికి పర్మిషన్ లేదని దాన్ని ఆపడం జరిగింది మరి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కడుతున్న ఆ నిర్మానానికి పర్మిషన్ ఉందా? హైదరాబాద్ రోడ్లో బస్ షెల్టర్ కు కొబ్బరికాయ కొట్టే సమయంలో ఇది ప్రజల కోసం ఉపయోగపడే కార్యక్రమం కాబట్టి దీనికి రాజకీయ కోణంలో చూడకుండా పర్మిషన్ ఇవ్వండి అని మున్సిపల్ చైర్మన్ను, కమిషనర్ను అభ్యర్థించి హామీ ఇచ్చిన తర్వాతనే అక్కడ ప్రారంభం చేయడం జరిగింది. రాజకీయ ఉద్దేశాలతో బస్ షెల్టర్ నిర్మాణాన్ని ఆపకుండా. ప్రజా సౌకర్యాన్ని దృష్ట్యా ఉంచుకొని పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ ఐదో వార్డ్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు,నాయకులు ఇరిగి రామన్న, తేలుకుంట్ల చంద్రశేఖర్, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు గీత మొదలైన వారు పాల్గొన్నారు.

# చౌటుప్పలలో ఘనంగా187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**చౌటుప్పల్ ఆగస్టు 19 (న్యూస్ వార్)**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుక్క స్వామి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి కాదని అద్వితీయమైన కళ అని కెమెరా వెనుక నిలబడి ఎంతోమంది జీవితాల్లోని చిరునవ్వులను, మధురమైన జ్ఞాపకాలను, బంధిస్తూ ఎల్లకాలం ఆ తీపి జ్ఞాపకాలు వారి కనుల ముందు కదలాడేటట్టు చేసే సృష్టికర్తలని అంటూ, ఫోటోగ్రాఫర్ లందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కాటం రాజు, జిల్లా సలహాదారుడు విశ్వనాథ్ చంద్రశేఖర్,జిల్లా గౌరవ సలహాదారుడు రవీందర్, చౌటుప్పల్ మాజీ అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు చింతల గణేష్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్ర రెడ్డి, జక్కా చలమందరెడ్డి, చౌటుప్పల్ మండలం ప్రధాన కార్యదర్శి వనం రుషి, కోశాధికారి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర శివ, వరికుప్పల మహేష్, పల్లెర్ల సుజిక్, ప్రచార కార్యదర్శి పగడాల శంకర్, కార్యవర్గ సభ్యులు మలిగే రవి, పగిళ్ల మహేష్, దాకోజి నాని, జాజుల రామకృష్ణ, పెదకంటి నాగేందర్, సంతోష్, ప్రవీణ్, రమేష్, పరమేష్, పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,